
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 253 | కర్నూలు | మంగళవారం అక్టోబర్ 14 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం కసరత్తు



అమరావతి, అక్టోబరు 13: ఆదాయ వనరుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఆదాయ వనరుల సమీకరణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలని గుర్తించేందుకు మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆరుగురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యుడిగా ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు.జీవోఎం సభ్యులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేశ్, వంగలపూడి అనితని కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో ఆదాయ వృద్ధికి ప్రత్యామ్నాయ చర్యల గుర్తింపు, అమలుపై చర్చించాలని ఆదేశాలు జారీ చేసింది. నెలవారీ ఆదాయాలను, లక్ష్యాలతో పోల్చి సమీక్షించాలని ఆజ్ఞాపించింది.ఆదాయ పనితీరును మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన సంస్కరణలపై సిఫార్సు చేయాలని దిశానిర్దేశం చేసింది. ఏపీ ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన మార్పులు, సాంకేతికత అమలుపై సిఫార్సులు చేయాలని మార్గనిర్దేశం చేసింది. ఆదాయ వనరుల పెంపు కోసం పరిపాలనా పరంగా బలోపేతం చేయడంపై చర్చించాలని సూచించింది. ఆదాయ వనరుల పెంపుకోసం చట్టాలు, నియమాలు, విధానాలకు సవరణల అవసరాన్ని సమీక్షించాలని ఆదేశాలు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం.పలు ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం, బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని ఆదేశించింది. పలు ప్రభుత్వ విభాగాల్లో విధానపరమైన అడ్డంకులని పరిష్కరించాలని సూచించింది. స్వర్ణాంధ్ర- 2047 దార్శనికతకు అనుగుణంగా మధ్యస్థ, దీర్ఘకాలిక ఆదాయ వ్యూహాలపై దిశానిర్దేశం చేయాలని ఆదేశించింది.పనితీరుపై సమీక్ష, కొత్త చర్యలపై చర్చ, అడ్డంకుల పరిష్కారం కోసం ప్రతినెలా సమావేశం కావాలని ఆదేశించింది. మంత్రుల బృందం ఎప్పటికప్పుడూ ప్రభుత్వానికి సలహాలు, నివేదికలు, సిఫార్సులు చేయాలని ఆజ్ఞాపించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖకు ఏపీ సీఎస్ కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.




అమరావతి, అక్టోబరు 13 ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీ దాదాపు 40 నిమిషాల పాటు జరిగింది. కర్నూలులో తలపెట్టిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. అలాగే, నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు మోదీని ఆహ్వానించారు. మరోవైపు ఢిల్లీలో రేపు (మంగళవారం) గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకునే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు.కాగా, చారిత్రాత్మక గూగుల్ ఏఐ హబ్‌కు రేపు(మంగళవారం) ఢిల్లీలో అవగాహన ఒప్పందం జరుగనుంది. చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ కృషితో అతిపెద్ద పెట్టుబడి ఏపీకి రానుంది. గూగుల్ రాకతో ఏఐ సిటీగా రూపాంతరం చెందనుంది విశాఖపట్నం. మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలి చర్చలు జరిగిన విషయం తెలిసిందే. ఈ డీల్ తో ఏపీకి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగ అవకాశాలని కూటమి ప్రభుత్వం కల్పించనుంది.

## రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. ఆయన ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది. 'పిటిషనర్ తరఫు న్యాయవాది వాదన విన్నాం. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద దాఖలైన ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు నిరాకరిస్తున్నాం. కావాలనుకుంటే ఈసీఐను పిటిషనర్ ఆశ్రయించవచ్చు' అని ధర్మాసనం పేర్కొంది. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.కాగా, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ పదేపదే విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. కొందరు పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం చేకూర్చేందుకే ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో ఓట్ల చోరీ విషయంలో బీజేపీ విజయవంతమైందని, అయితే బీహార్‌లో మాత్రం ఓట్ల చోరీ జరగనీయమన్నారు. అయితే, ఈ ఆరోపణలను బీజేపీ నేతలతో పాటు ఎన్నికల కమిషన్ అధికారులు తోసిపుచ్చారు. రాహుల్ తన ఆరోపణలను తగిన ఆధారాలు చూపిస్తూ అఫిడవిట్‌తో ముందుకు రావాలని ఈసీ సూచించింది.

## ఏపీ పోలీసుల యాక్షన్.. దిగొచ్చిన పేర్ని నాని



మచిలీపట్నం, అక్టోబరు 13: మచిలీపట్నం పోలీసులు యాక్షన్ చేపట్టడంతో మాజీ మంత్రి పేర్ని నాని దిగొచ్చారు. ఈ క్రమంలో పేర్ని నానితో సహా మచిలీపట్నం పోలీస్ స్టేషన్‌కి క్యూ కట్టారు వైసీపీ నేతలు ఇటీవల మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద అనుమతులు లేకుండా ధర్నా చేశారు వైసీపీ నేతలు.ఈ క్రమంలో పోలీసుల అనుమతి లేకుండా ఆందోళన చేయడంతో 400 మంది వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. సుమారు 100 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు సమాధానం ఇవ్వకుండా మొన్నటి వరకు పోలీసులతో దోబూచులాడారు ఫ్యాన్ పార్టీ నేతలు. రెండు రోజుల క్రితం వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న అరెస్ట్‌తో వైసీపీ నేతలు అలర్ట్ అయ్యారు. పేర్ని నానితో సహా పోలీస్ స్టేషన్‌కి వచ్చి నోటీసులకు రిప్లై ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల నుంచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు ఎస్ఐ ప్రభాకరరావు.

## సీట్ల కేటాయింపుపై జితన్ రామ్ మనస్తాపం

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్)కు 6 సీట్లు కేటాయించడంపై ఆ పార్టీ సుప్రీం, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ స్పందించారు. తమ పార్టీకి కేవలం ఆరు సీట్లు కేటాయించడంతో మనస్తాపం చెందినట్టు చెప్పారు. అయితే ఎన్డీయే (ఔఅం) నిర్ణయాన్ని తాను వ్యతిరేకించడం లేదన్నారు. కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికార కూటమిని పటిష్ఠం చేసేందుకు తమ కృషి కొనసాగుతుందని చెప్పారు.'ప్రధాన మంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. బిహార్‌కు ఎంతో చేశారు. సీట్ల షేరింగ్ విషయంలో నాయకత్వానికి మేము బాసటగా ఉంటాం. నాయకత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే పటిష్టతకు కృషి చేస్తాం. బిహార్‌లో ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేయనుంది' అని మాంఝీ చెప్పారు. తాము 15 సీట్లు అడిగినప్పటికీ కేవలం ఆరు సీట్లే ఇచ్చారని, దీనిపై మనస్తాపం చెందినప్పటికీ ఎన్డీయే నిర్ణయాన్ని వ్యతిరేకించడం లేదని అన్నారు. దక్కిన సీట్లతోనే ముందుకు వెళ్తామని తెలిపారు. హెచ్ఏఎం (సెక్యులర్)తో పాటు సీట్ల షేరింగ్‌లో భాగంగా రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా కు కూడా ఆరు సీట్లు దక్కాయి. రాష్ట్రంలో బిగ్ బ్రదర్ ఎవరనే ప్రసక్తి లేకుండా జేడీయూ, బీజేపీ చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ రెండు పార్టీల తర్వాత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) ఎక్కువ లబ్ధి పొందింది.

## ఆర్థిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్.. ఈసారి ఎవరంటే..



ఆర్థిక శాస్త్రంలోనూ ముగ్గురికి నోబెల్ బహుమతి వరించింది. జోయెల్ మోకిర్, పీటర్ హౌవిట్, ఫిలిప్ అఘియన్ ఈ ఏడాదికి గానూ నోబెల్ సొంతం చేసుకున్నారు. భౌతిక, రసాయన, వైద్య శాస్త్రాల్లో ఇప్పటికే ముగ్గురు చొప్పున నోబెల్ ప్రైజ్ వరించిన సంగతి తెలిసిందే. భారత కాలమానం ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 3:15గంటలకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుతులు పొందిన ముగ్గురి వివరాలను నోబెల్ ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు.'ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధి'ని వెల్లడించినందుకు గాను జోయెల్ మోకిర్, ఫిలిప్ అఘియన్, పీటర్ హౌవిట్ నోబెల్ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన నేటితో ముగిసింది.కాగా, ప్రపంచ ఆర్థిక శాస్త్రవేత్తలందరి దృష్టి 'స్వీడిష్ రిక్స్ బ్యాంక్ ప్రైజ్ ఇన్ ఎకనామిక్ సైన్సెస్ ఇన్ మెమరీ ఆఫ్‌ఆల్ఫ్రెడ్ నోబెల్'పైనే ఉంది. ఆరు రంగాల్లో విశిష్టమైన సేవలందించినందుకు గాను నోబెల్ ఫౌండేషన్ ప్రకటించే నోబెల్ బహుమతుల్లో ఆర్థిక శాస్త్రంలో పొందే నోబెల్ బహుమతిని అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తుంటారు.




అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను పరుగులు పెట్టేలా చేస్తున్నాయి. ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిలను అందుకుంటున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్ 10 బంగారం ధర రూ.1,25,410గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,960, 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.94,060కి చేరుకున్నాయి. వెండి ధరల్లో కూడా ఇదే దూకుడు కనిపిస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,85,100కి చేరుకుంది ఇక అంతర్జాతీయంగా కూడా బంగారం ధరల అసాధారణ స్థాయిలో పెరుగుతున్నాయి. సోమవారం తొలిసారిగా 4100 డాలర్ల మార్కును దాటింది. ప్రస్తుత దేశీ, అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ర్యాలీకి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. 2022 నుంచి కొనసాగుతున్న యుద్ధాలు, అమెరికా, చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, ఇజ్రాయెల్-హమాస్ పోరు వంటివన్నీ మదుపర్లకు మార్కెట్లపై నమ్మకం తగ్గించాయి. భద్రమైన పెట్టుబడిగా పేరొందిన బంగారం వైపు మళ్లేలా చేస్తున్నాయి. అమెరికా డాలర్ అంతకంతకూ బలహీనపడటం కూడా బంగారానికి డిమాండ్ పెంచింది. 2025 లో ఇప్పటివరకూ డాలర్ విలువ 10 శాతం పతనం కావడంతో జనాలు బంగారం, వెండి ఇతర విలువైన లోహాల వైపు మళుతుండటంతో రెక్కలు వచ్చాయి.

శ్రీచక్ర

మంగళవారం అక్టోబర్ 14 2025

# సంపాదకీయం

## చేపలను మింగుతున్న కాలుష్యం !

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్‌బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷-రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రం లోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు. గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి.

# కూటమి ప్రభుత్వంది మద్యం మాఫియా రాజ్యం

**ప్రజల ప్రణాలతో చెలగాటం ఆడుతున్న టీడీపీ ప్రభుత్వం,**
**టిడిపి ముసుగులో నకిలీ మద్యం**
**ప్రజల ప్రాణాలను పణంగా పెట్టిన ఘనుడు చంద్రబాబు**









ఎమ్మిగనూరు, అక్టోబర్, 13 (శ్రీ చక్ర):-వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోనీ పార్టీ కార్యాలయం నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైసిపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారని తెలిపారు. ఎక్కడికక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడింది. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరువులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు,తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే,ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుంది. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు.దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు,అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మద్యం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా పర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్తం కళ్లారా చూసింది.కాకలు తీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన తెగులుగుదేశం పార్టీ నేతలు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు.వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది. ఇందులో బయటపడ్డ వాళ్లు ఎవరో కాదు గత ఎన్నికల్లో టీడీపీ నుంచి తంబళ్లపల్లె ఇన్ఛార్జిగా పోటీచేసిన దాసరపల్లి జయచంద్ర రెడ్డి, ఆయన బావమరిది గిరిధర్ రెడ్డి,మరొక టీడీపీ నాయకుడు కట్టా సరేంద్రనాయుడు, మరొక వ్యక్తి జనార్దనరావు వీళ్లంతా ఒక ముఠా వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం,టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది. అందుకనే చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు. మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా రెండూ చేస్తున్నాడు. ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు. అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టులు అని ప్రచారం చేస్తున్నాడు.అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరలాగ నడుపుకుంటూ పోతాడు. జయచంద్రారెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు రెండు సంవత్సరాలుగా ఎందుకు తెలపలేదు? గతంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేని చేసి, లోకూడా టీడీపీ నుంచి పోటీచేసిన శంకర్యాదవ్కు టీడీపీ టిక్కెట్టు ఎందుకు ఇవ్వలేదు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పగలడా జయచంద్రారెడ్డికి ఏ బేసిస్ మీద ఎమ్మెల్యే టికెట్ వచ్చిందో చంద్రబాబుకు తెలియదా? వయా కిలారు రాజేష్, ఆతర్వాత లోకేష్ ఇదే కదా రూటు అంది అందరికీ తెలిసిందే కదా? శంకర యాదవ్ దగ్గర డబ్బులు సరిపడా లేవు కాబట్టి, జయచంద్రారెడ్డి కట్టలు,కట్టలు డబ్బులు ఇచ్చాడు కాబట్టి చంద్రబాబు ద్వారా లోకేష్ టిక్కెట్టు ఇప్పించాడు. ఇది అందరికీ తెలిసిందే కదా? గడచిన ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడానికి ముందే జయంద్రారెడ్డి ఒక్క బటన్తో రాజేష్కు కట్టలు కట్టలు పంపడం, ఆ కట్టలు లోకేష్ బాబుకు చేరడం, లోకేష్ చేరుకున్నాయని నిర్ధారించుకున్న తర్వాత చంద్రబాబునాయుడు టిక్కెట్టు ఇవ్వడం.ఇది వాస్తవం కాదా. మరి వైయస్సార్సీపీ కోవర్టు అంటూ ఇప్పుడు ప్లే ఫిరాయించి ఎవర్ని మోసం చేద్దామని ఈ డైవర్షన్ గేమ్ ఆడుతున్నారో టిడిపి వాళ్లే చెప్పాలి. పెద్దిరెడ్డికి సన్నిహితుడైతే మీరెందుకు టిక్కెట్ ఇచ్చారు? పెద్దిరెడ్డి ఇతమ్ముడిమీద పోటీ ఎందుకు పెట్టారు? ఏడాదిన్నర తర్వాత మీకు కోవర్టుగా కనిపించాడా? అలా అయితే మా పార్టీనుంచి, మీరు డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చిన నెల్లూరు ఎంపీ వీపీఆర్ కూడా మా కోవర్టే, మాగుంట శ్రీనివాసులరెడ్డి మా కోవర్టే. లావు శ్రీ కృష్ణదేవరాయులు మా కోవర్టే,తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు మా కోవర్టే,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిమా కోవర్టే, కొలుసు పార్థసారథి, రాం ప్రసాదర్రెడ్డి, అలాగే సుభాష్ ఈముగ్గురు కూడా మంత్రులూ మా కోవర్టులేనని చంద్రబాబు ఒప్పుకుంటున్నాడా?, నీడన చూసి కూడా భయపడే చంద్రబాబు కోవర్టులను పెట్టుకుంటాడా? మీరు అడ్డంగా దొరికిపోయి,ఇలాటి పిచ్చి,పిచ్చి కథలు చెప్తున్నారు. మీరు ఎంత డిఫెన్స్లో ఉన్నారో అర్థం అవుతోంది వైయస్సార్సీపీకి చెం చెందిన వారితో కలిసి ఆఫ్రికాలో ఈ కల్తీ లిక్కర్ కేసు నిందితులు వ్యాపారాలు చేశారు.వారితో జయచంద్రారెడ్డికి సత్సంబంధాలు ఉన్నాయంటూ ఇంకో డైవర్షన్ చేస్తున్నారు.ములకలచెరువు కల్తీ లిక్కర్ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? ఇబ్రహీంపట్నం కల్తీ ఫ్యాక్టరీ ఆఫ్రికాలో ఉందా? ఆంధ్రప్రదేశ్లో ఉందా? తనకు ఆఫ్రికాలో డిస్టలరీలు ఉన్నాయని జయచంద్రారెడ్డి ఎన్నికల అఫడవిట్లోనే పెట్టారు.ఆరోజు మీకు కనిపించలేదా ఈయన ఆఫ్రికాలో వ్యాపారాలు చేశాడని మీరు తప్పులు చేసి, తప్పించుకునేందుకు డ్రామాలు చేస్తారా? పోనీ ఇది పక్కనపెడదాం పాలకొల్లులో కల్తీ మద్యం ఎవరిది? ఏలూరులో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? అమలాపురంలో పట్టుబడ్డ కల్తీమద్యం ఎవరిది? చివరకు అనకాపల్లి జిల్లా పరవాడలో పట్టుబడ్డ కల్తీ మద్యం ఎవరిది? అక్కడ టీడీపీ నాయకుడు రత్తలరాముకి ఆఫ్రికాలో సంబంధాలు లేవు కదా,ఆంధ్రాలో ఉన్న మన స్పీకర్ అయ్యన్నపాత్రుడితో కదా సంబంధాలు ఉన్నాయి? మరి వీరు తయారు చేస్తున్న కల్తీమద్యం సంగతి ఏంటి? ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు. ప్రభుత్వంలోనే ఉన్న మరొక పేకాట కింగ్, టీడీపీ నాయకుడు రేపల్లె ప్రాంతంలో ఇష్టానుసారంగా కల్తీమద్యం నడుపుతున్నాడు. అతనూ ఆంధ్రాలోనే ఈ దందా చేస్తున్నాడు. ఇప్పుడు జరుగుతున్న నేరాలన్నీ కూడా ఆంధ్రాలో జరుగుతున్నాయి.రామోజీరావు కొడుకు కిరణ్, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చాలా కష్టాలుపడి తిమ్మిని, బమ్మిని చేయడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసి, బెల్టుషాపుల్లో కూడా తనిఖీలు చేయాలి కదా. పర్మిట్ రూమ్స్ తనిఖీలు చేసేది కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు అలా ఎందుకు జరగలేదు? కారణం దీనికి గ్యాంగ్ లీడర్ చంద్రబాబునాయుడే చంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు.రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది ఒక బాటిల్ కోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే కాని వారికి బాటిల్ దగ్గర రూ.90 లు మిగులుతుంది. ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు. అందుకనే ఈమధ్యకాలంలో 99 రూపాయలు లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది. ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు. దీనికి కారణం వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పిండచమే దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తామని వైకాపా నాయకుల హెచ్చరించారు. గతంలో ప్రభుత్వ ఆధీనంలోనే దుకాణాలు ఉండేవని ఫ్యాక్టరీలు తయారీ దగ్గరనుంచి కింది స్థాయి వరకు సప్లై చేసి ప్రతిచోటా చెకింగ్ ఉండేదని తెలిపారు. కల్తీ మద్యాన్ని మధ్యలో చొప్పిచండం అసంభవం ఇవాళ ప్రతి నాలుగైదు బాటిళ్లలో కూడా ఒక కల్తీ మద్యం బాటిల్ ఉంటోంది.అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తిచేస్తున్నాం మద్యాన్ని తాగే అలవాటు ఉన్నవారు కాస్త జాగ్రత్తగా చూసుకోండి అటు ఇటూ అయితే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది లివర్లు, కిడ్నీలు, ఇలాగే పాడైపోతాయి అని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.లిక్కర్ కేసు నిందితుల్లో గతంలోకూడా నేరాలు ఉన్నాయి మీకు అత్యంత సన్నిహితుడైన కట్టా సరేంద్ర నాయుడు ఒక డబుల్ మర్డర్ కేసులో జీవిత శిక్షపడింది చివరకు 2016-17 మధ్య ఇదే చంద్రబాబునాయుడు ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టి మరీ విడుదలచేసింది.అలాంటి వ్యక్తులను కల్తీ లిక్కర్ దందాకు వాడుకుంటున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు, మునిసిపల్ వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు,ఎంపీటీసీ లు,సర్పంచులు,రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ,పట్టణ,మండల ,గ్రామ,కమిటీ సభ్యులు, అనుబంధ విభాగల సభ్యులు,మహిళలు, నాయకులు, కార్యకర్తలలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి కార్యకర్తలు టిడిపిలోకి చేరిక





ఎమ్మిగనూరు,అక్టోబర్, 13 (శ్రీ చక్ర):- గోనెగండ్ల వైసీపీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి,తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు రమణి కుమారి వారి అనుచరులు దాదాపు 200 మంది వైసీపీ కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు వైసిపి కార్యకర్తలు తెలిపారు. టిడిపి పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతంకు, కృషి చేసి, టిడిపి ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి వారిని సాధారణంగా టిడిపిలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి భారీ గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి జిల్లా అధ్యక్షులు అడబాలకు నాగిరెడ్డి సతీష్ రావు శుభాకాంక్షలు.

**అమలాపురంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ నాగిరెడ్డి.బొకే అందజేసి ఘనంగా సత్కరించిన బిజేపి నేత నాగిరెడ్డి.**

రామచంద్రపురం, అక్టోబర్ 13( శ్రీచక్ర)డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పుట్టినరోజు పురస్కరించుకుని హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈమేరకు బిజేపి నాయకులు ,సర్పంచ్ సతీష్ రావు జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణను సోమవారం అమలాపురంలో కలిసి శాలువా కప్పి బొకే, అందజేసి ఘనంగా సత్కరించారు అలాగే కేకు కట్ చేసి ఆయునకు తినిపించి తన అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం స్వీట్లు పండ్లు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రధాని సభను విజయవంతం చేద్దాం.. మంత్రి టీజీ భరత్



కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీ చక్ర): అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం కర్నూలు నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 16వ తేదీన ప్రధాని పర్యటనను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కర్నూలుకు ప్రధాని మోదీ వస్తున్నందున చాలా అంచనాలున్నాయన్నారు. నాటి రాజధాని అయిన కర్నూలుపై ప్రధాని మోదీకి అవగాహన ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన ప్రాంతమైన కర్నూలుకి ప్రధాని మోదీ ఏమైనా వరం ప్రకటిస్తారా అన్న ఆశ ప్రజల్లో ఉందన్నారు. ఇక తమ కూటమి ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వలన ప్రజలకు చాలా మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ రాకతో కర్నూలుకు దేశ వ్యాప్తంగా గుర్తింపు

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మంత్రి టీజీ భరత్



కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలుకు వస్తున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అందరి చూపు కర్నూలుపై ఉంటుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు వల్ల శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం కర్నూల్ నగరంలోని ఎం.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లతో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, నాగేశ్వర రావు యాదవ్, జనసేన నాయకుడు అర్షద్, బీజేపీ నాయకుడు సూర్య, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం అవుతుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. సభకు ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల వల్ల పేదలకు లాభం కలుగుతుందని చెప్పారు. కర్నూలు జిల్లాను ఇండస్ట్రియల్ హబ్ గా చేస్తున్నామని చెప్పారు. ప్రధాని రాకతో కర్నూలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నారు. పెట్టుబడిదారులు ఇక్కడికి తరలివస్తారని అన్నారు. ఇందుకు నాయకులు అందరూ సహకరించాలని.. సభను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ జిఎస్టి సంస్కరణల గురించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని చెప్పారు. 16వ తేదీన జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఇంట్లో పండుగ అనుకొని ప్రతి ఒక్కరూ సభకు తరలి రావాలని ఆయన చెప్పారు. తమ ప్రభుత్వంలో కర్నూలుకు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో పరిశ్రమలు వస్తాయని తెలిపారు. యువత ఇతర రాష్ట్రాలకు వెళ్ళకుండా ఇక్కడే ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం దేవినేని ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జీఎస్టీ సభకు ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలి

### ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్







కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర): కమాండ్ కంట్రోల్ రూమ్ సమర్థవంతంగా పని చేయాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ తెలిపారు. సోమవారం గౌరవ ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో కంట్రోల్ రూమ్ పని తీరు పై ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో పని చేసే వారు 24 గంటలు షిఫ్ట్ ల వారిగా డ్యూటీ లు వేసుకొని ప్రతి 3 గంటలకు ఒకసారి అని టీం ల నుండి సమాచారం తెప్పించుకోవాలన్నారు..ప్రతి యొక్క టీమ్ చేస్తున్న పని ఏ రకంగా జరగాలో ఆ రకంగా జరుగుతుందా? లేదా? సరైన సమయంలో పనులు మొదలుపెట్టారా? లేదా? నిర్దేశించిన సమయంలో పని పూర్తయిందా? లేదా? అనే వివరాలను సేకరించి తెలియజేయడానికే కంట్రోల్ రూమ్ లో టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ ఎం ఎస్ రూపంలో జరుగుతున్న పనుల గురించి వివరాలు పంపాలన్నారు.. ముఖ్యంగా ఏ పని పురోగతి లేదు అనే విషయాలను హైలైట్ చేసి పంపాలన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి, ఐఏఎస్ అధికారి విజయ సునీత, దినేష్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశీ, సచిన్, తదితరులు పాల్గొన్నారు..

# కల్తీ మద్యంతో ప్రాణాలు తీస్తున్న కూటమి ప్రభుత్వం

### నకిలీ మద్యంపై కర్నూలు ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయం వద్ద ధర్నా





కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర ): కల్తీ మద్యంకి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మహిళలతో,నాయకులతో కలిసి మద్యం బాటిళ్లతో ధర్నా చేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్న ప్రభుత్వ పెద్దలు, రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచెత్తారు. ఎక్కడిక్కడ నకిలీ ఫ్యాక్టరీలు పెట్టి, కల్తీ మందు తయారుచేసి, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి, వారికి అమ్మి అడ్డంగా కోట్ల రూపాయల సంపాదించుకున్న ఒక దారుణమైన మాఫియా కథ ఇటీవలే బటయపడిందన్నారు. చిత్తూరు జిల్లా ఎక్కడో సరిహద్దు నియోజకవర్గం తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరులో బయటపడ్డ టీడీపీ వాళ్ల కల్తీ ఫ్యాక్టరీ లింకులు.. తర్వాత బెజవాడలోనూ బయటపడ్డాయి. జరిగిన ఘటలను అన్నింటినీ ఒక చోట పేర్చి చూస్తే... ఈ మాఫియా ఎంత విస్తారంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు. కల్తీ మద్యాన్ని ఎలా తయారు చేస్తున్నారు, దానికి ముడిసరుకును ఎలా తెచ్చుకుంటున్నారు, అసలు బాటిళ్ల తరహాలోనే ఈ కల్తీ మద్యం బాటిళ్లను ఎలా తయారు చేస్తున్నారు, వాటి లేబుళ్లను ఎలా తయారు చేస్తున్నారు, అసలు బాటిళ్లలా ఫెర్ఫెక్ట్ సీళ్లు ఎలా వేస్తున్నారో రాష్ట్రం మొత్తం, దేశం మొత్త చూసిందని ఆయన పేర్కొన్నారు. కాకలుతీరిన మాఫియా ముఠాలు మాత్రమే ఇలాంటి దందాను చేయగలవు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేని తెగులుగుదేశం పార్టీ మనుషులు అత్యంత పగడ్బందీగా దీన్ని నడుపుతున్నారు. వాళ్లు చేసిన మద్యం అక్రమాలకు సంబంధించి ప్రతి ఆధారం కూడా ఫొటోలు సాక్షిగా, వీడియోల సాక్షిగా బయటపడింది.వీళ్లు నకిలీ మద్యాన్ని తయారు చేయడం, రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న లిక్కర్ షాపులకు సప్లై చేయడం, వాళ్లు అక్కడ అమ్మడం, టీడీపీ వాళ్ల చేతుల్లోనే ఉన్న బెల్టుషాపులకు సప్లై చేయడం ఇదంతా ఒక దందాలా కొనసాగుతోంది. అందుకనే చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ప్రభుత్వం మద్యం దుకాణాల మీద బురదజల్లి, వాటిని లేపేశాడు. మొత్తం లిక్కర్ వ్యాపారాన్ని తన మనుషుల చేతిలో పెట్టి, అటు ఆ దందా, ఇటు ఈ కల్తీ లిక్కర్ దందా.. రెండూ చేస్తున్నాడు. ఆధారాలతో అడ్డంగా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు ఇప్పుడు డైవర్షన్ గేమ్స్ ఆడుతున్నాడు. అసలు జయచంద్రారెడ్డి తెలుగుదేశం మనిషే కాదు, ఈ నిందితులెవ్వరూ తెలుగుదేశం వాళ్లు కారు, వీళ్లంతా వైయస్సార్సీపీ కోవర్డుటు అని ప్రచారం చేస్తున్నాడు. అంటే అడ్డంగా దొరికిపోయిన వాడ్ని వైయస్సార్సీపీ కోవర్టు అంటాడు, దొరక్కపోతే వాడు చల్లగా ఈ కల్తీ మందు దందా చేస్తూ, దొరకలాగ నడుపుకుంటూ పోతాడు. ఏలూరు జిల్లాకు చెందిన ఒక టీడీపీ నాయకుడు, డజన్లకొద్దీ కేసులున్న నాయకుడు, ఎవర్నిపడితే వారిని తిట్టి, కొట్టే నాయకుడు ఇప్పుడు దారుణంగా కల్తీ మద్యం దందా నడుపుతున్నాడు. మరి అతను ఉన్నది ఆంధ్రాలోనే కదా? ఆఫ్రికాతో సంబంధాలు లేకుండానే అతడు ఎలా నడపగులుగుతున్నాడు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే... నకిలీ మద్యాన్ని నియంత్రించాలన్న ఉద్దేశం ఉంటే, ములకలచెరువులో, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం ఫ్యాక్టరీలుబయటపడినప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి లిక్కర్ షాపులో సోదాలు చేసిది, బెల్టుషాపుల్లో తనిఖీలు చేసిది. పర్మిట్ రూమ్స్ లో తనిఖీలు చేసేది. కల్తీ మందు సప్లై చైన్ మొత్తం బ్రేక్ చేసేవాళ్లు. నియోజకవర్గాల వారీగా తనిఖీలు చేసి మొత్త కల్తీ మద్యం ఫ్యాక్టరీలను బయటకు తీసేవాళ్లు. అలా ఎందుకు జరగలేదు? కారణంచంద్రబాబు ఇలా డైవర్ట్ ఎందుకు చేస్తున్నాడో తెలియనిది కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి నకిలీ యూనిట్లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయి. వాటినుంచి యథేచ్ఛగా లిక్కర్ షాపులకు, బెల్టుషాపులకు సప్లై అవుతోంది. ఒక బాటిలో కోసం చేస్తున్న ఖర్చు కేవలం రూ.10లు మాత్రమే. కాని వారికి బాటిల్ దగ్గర రూ.90 లు మిగులుతుంది. ప్రతి ఏటా చూస్తే వేలాది కోట్ల దందా ఇది. పై నుంచి కింది స్థాయి వరకూ పంచుకుంటున్నారు.అందుకనే ఈమధ్యకాలంలో 99ల లిక్కర్ను, చీప్ లిక్కర్ను ఉద్దేశ పూర్వకంగా ప్రభుత్వం నియంత్రించింది. ఉద్దేశ పూర్వకంగా ఆర్డర్లు నియంత్రిస్తున్నారు. దీనికి కారణంగా.. వీటిస్థానంలో నకిలీ మద్యాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా వారి మాఫియా సదుపాయం, సౌలభ్యం కల్పిండచమే. దీనిపైకూడా సమగ్ర వివరాలతో మరోసారి ప్రజలముందుకు వస్తాం అని కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు,మండల నాయకులు,మహిళలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన కు 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రత

### ప్రధాని పర్యటన ప్రాంతాలలో 200 సిసి కెమెరాలతో గట్టి నిఘా
### ప్రధానమంత్రి పర్యటన పరిసరాల ప్రాంతాలలో డ్రోన్ల ఎగురవేత పై నిషేధం
### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి బందోబస్తు నిమిత్తం విచ్చేసిన అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై స్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా సోమవారం కర్నూలు , పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో పసుపుల రోడ్డు లో ఉన్న యుబీఆర్ కన్వేన్షన్ హాల్ లో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసు అధికారులకు బ్రీఫింగ్ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశాలు, బహిరంగ ప్రదేశం, రూట్ డైవర్షన్స్ గురించి వివరిస్తూ జియో గ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ మాట్లాడారు. అడిషనల్ ఎస్పీ స్థాయి నుండి ఎస్సై ర్యాంకు అధికారులు ఆయా సెక్టార్ ఇంచార్జ్ ఐపియస్ ల దగ్గర విధులు నిర్వహించాలన్నారు. బహిరంగ సభ ప్రదేశం దగ్గర 7 గురు ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామన్నారు. ప్రధాన మంత్రి గారికి భద్రత పరంగా అత్యంత భద్రత ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి బహిరంగ సభకు దగ్గరగా ఉన్నప్పుడు గాని, బహిరంగ సభ నుండి వచ్చే,వెళ్లే సమయంలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు ఫోటోలు, విడియోలు తీయరాదన్నారు. డిజిపి కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. సుమారు 7,500 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించామన్నారు. అందరూ బాధ్యతగా పని చేయాలన్నారు. ఎయిర్ పోర్టు దగ్గర , బహిరంగ సభ, పబ్లిక్ గ్యాలరీలు , పార్కింగ్ ప్రాంతాల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానితులు కన్పిస్తే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి 7 వేల బస్సులలో ప్రజలు బహిరంగ సభకు వస్తారన్నారు. ఇందులో 3 వేల బస్సులు ఆర్ టి సి కి చెందినవి , 4 వేల ప్రవేట్ బస్సులలో ప్రజలు ప్రధానమంత్రి బహిరంగ వస్తారన్నారు. ప్రధాన మంత్రి పర్యటన ప్రాంతాలలో రేపటి( అక్టోబర్ 14 వతేది) నుండి అక్టోబర్ 16 వ తేది వరకు కర్నూలు సబ్ డివిజన్ లో "నో ఫ్లై జోన్ ఫర్ డ్రోన్స్" గా ప్రకటించామన్నారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్ కెమెరాలను ఎవరూ కూడా వినియోగించరాదన్నారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అందరూ సహకరించాల ఆయా జిల్లాల నుండి వచ్చిన ట్రైనీ ఐపియస్ లు , అడిషనల్ ఎస్పీలు , డిఎస్పీలు , సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రపంచానికే అహింసా మార్గాన్ని చూపిన గొప్ప వ్యక్తి మహాత్ముడు



మార్కాపురం అక్టోబర్ 13 శ్రీ చక్రమార్కాపురం 13.10.2025 తేదీ ఉదయం 10:00 గంటలకి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, మార్కాపురం నందు అవొపా ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని జరిగిన వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అవొపా అధ్యక్షులు చీదెళ్ళ లక్ష్మణరావు మాట్లాడుతూ సత్యం, శాంతి, అహింస మార్గాలను అవలంబించి భారతదేశానికిస్వాతంత్రంతీసుకొచ్చిన మహాత్ముడు ప్రపంచానికే ఆదర్శనీయంమరియు ఆయన రాసిన సత్యశోధనలు ఎన్నో విషయాలు తెలుపుతుందని వాటిలో కొన్ని నా విద్యార్థులు అలవర్చుకొని జీవితంలో ఉన్నతి సాధించాలని తెలియజేశారుముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర ఆవోప జనరల్ సెక్రెటరీ శ్రీ రాచపూడి సుబ్బారావు గారు మాట్లాడుతూ విద్య, వైద్యం, సేవ వంటి కార్యక్రమాలతో రాష్ట్ర అవొపా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అదేవిధంగా మార్కాపురం శాఖ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు వ్యాసరచన పోటీల సీనియర్ విభాగము లో ఫస్ట్ ప్రైజ్ కే మేఘనా రెడ్డి ,వివేకానంద., సెకండ్ ప్రైజ్ ఎస్ కే సంషీర్జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్., మరియొక సెకండ్ ప్రైజ్ సిహెచ్ శ్రీదివ్య, జడ్పీహెచ్ఎస్ చిన్నారెడ్డి పల్లి., థర్డ్ ప్రైస్ వి కార్తికేయ వైష్ణవి ఓం సాయి వికాస్ విద్యానికేతన్ మరియు 10 కన్సోలేషన్ ప్రైజులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జూనియర్ విభాగము నందు ఫస్ట్ ప్రైజ్ డి సమీరా వివేకానంద., సెకండ్ ప్రైజ్ టి డిలియా కమల కాన్సెప్ట్ స్కూల్., థర్డ్ ప్రైజ్ వి సాహితీ జడ్.పి.హెచ్.ఎస్ పెద్దారవీడు మరియు 10 కన్సోలేషన్ ప్రైజులు కూడా ఇవ్వడం జరిగింది. మార్కాపురం, పెద్దారవీడు మరియు తర్లపాడు మండలాల నుండి 200 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా క్రాంతి కుమార్ ప్రమాణ స్వీకారం



మార్కాపురం అక్టోబర్ 13 శ్రీ చక్రమార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ గఅధ్యక్షతన తర్లుపాడు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా జనసేన పార్టీ తరుపున వెలుగు క్రాంతి కుమార్ గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పెద్దిపూడి విజయ్ కుమార్ గారు, ప్రకాశం జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి రాయపాటి అరుణ గ, స్థానిక ఏఎంసీ చైర్మన్ లు మరియు పీఏసీఎస్ చైర్మన్ లు హాజరవ్వడం జరిగింది. అనంతరం ప్రకాశం జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య గారు తర్లుపాడు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా వెలుగు క్రాంతి కుమార్ గారితో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ గారు మాట్లాడుతూ తర్లుపాడు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వెలుగు క్రాంతి కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ తోటి వారికి సహాయపడాలని, గతంలో జరిగిన అవకతవకలను సరిచూసుకొని ముందుకు సాగాలని, అలాగే ఈ కార్యక్రమానికి వర్షానికి సైతం లెక్కచేయకుండా విచ్చేసిన ముఖ్య అతిథులకు, ప్రకాశం జిల్లా జనసేన ఇంచార్జిలకు, మండల అధ్యక్షులకు, ఏఎంసీ చైర్మన్ లకు, పీఏసీఎస్ చైర్మన్ లకు, ఎన్డీఏ కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి జనసేన, తెలుగుదేశం మరియు బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు మరియు అభిమానులు పాల్గొన్నారు

# నియోజకవర్గ గౌడ సంఘం నూతన కమిటీ సమావేశం



మార్కాపురం అక్టోబర్ 13 శ్రీ చక్రమార్కాపురంశ్రీకవిలగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపం (నరసింహస్వామి కొండ) నందు కంచర్ల కాశయ్య గౌడ్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ గౌడ సంఘ నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభా ఆధ్యక్షులుగా ఇల్లూరి రంగస్వామి గౌడ్ గారు వ్యవహరించారు . ఈ సందర్భంగా అందరూ కూడా కీర్తిశేషులు మాజీ మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజ్జ రమణ గౌడ్ గారికి వారి పవిత్ర ఆత్మ శాంతి కొరకు 5 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తమ్ముడు గజ్జ నాగరాజు గౌడ్ మరియు కుమారుడు దీపక్ గౌడ్ కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ గజ్జ రమణ గౌడ్ గారి సేవలు ఎన్నటి మర్చిపోలేనివి అని కొనియాడారు.అనంతరంఅందరి ఏకాభిప్రాయంతో మార్కాపురం నియోజకవర్గగౌడసంఘఅధ్యక్షులుగా కొమర వెంకట నరసింహారావు గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నాగార్జున గౌడ్ గారిని, కోశాధికారిగా వేములకొండ శ్రీనివాసులు గౌడ్ ని, ఉపాధ్యక్షులుగా పొదిలి మండలం నుంచి జూపల్లి ఏడుకొండల గౌడరిని, జాయింట్ సెక్రటరీగా కోనకల మిట్ల మండలం నుంచి పెదారికట్ల వాస్తవ్యులు కానాల నరసింహారావు గౌడ్ ని, గౌరవ అధ్యక్షులుగా కంచర్ల కాశయ్య గౌడ్ గ మరియు జూపల్లి హనుమయ్య గౌడ్ ని, వ సలహాదారులు గా బత్తిని శ్రీనివాసరావు గౌడ్ ని మరియు కొమర వెంకటేశ్వర్లు గౌడ్ గని, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గజ్జ వెంకటేశ్వర్లు గౌడ్ ని, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దొంత కృష్ణ గౌడ్ ని, ఉపాధ్యక్షులుగా కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్ గారిని, మరో ఉపాధ్యక్షులుగా అలగాని కృష్ణయ్య గౌడ్ గారిని, కార్యదర్శిగా గజ్జ రంగారావు గౌడ్ ని, కార్యవర్గ సభ్యులుగా కంచర్ల చెన్న కృష్ణ గౌడ్ ని, దొంత హరి గౌడు,గుండ్ల వెంకటేశ్వర్లు గౌడ్ ని, జూపల్లి అల్లూరయ్య గౌడ్ గారు,తుళ్లూరి కోటేశ్వరరావు గౌడ్ వారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య గౌడ్ వీళ్ళందరికీ అభినందనలు తెలియజేశారు. అలాగే కంచర్ల కాశయ్య గౌడ్ మాట్లాడుతూ గత కమిటీ మార్కాపురం గౌడ భవన్ కొరకు దాదాపుగా 40 లక్షల విలువ చేసి 51 సెంట్లు స్థలం కొనుగోలు చేయడం జరిగింది ఈ కమిటీ కూడా ఇంకా ఏదైనా మంచి కార్యక్రమాలు చేస్తారని ఆశిస్తున్నాము అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లూరి రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ మనం అందరం కూడా చాలా ఐక్యమత్యంగా ఉండడం చాలా అవసరం అని అలాగే కుటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌడలకు మద్యం షాపుల వ్యాపారంలో 10 % రిజర్వేషన్ కల్పించడం జరిగింది కానీ మనం చాలా తక్కువ శాతం పాల్గొన్నాము. కాని తర్వాతి రెన్యువల్ లో మద్యం షాపుల వ్యాపారంలో మన గౌడులుకు ఇచ్చినటువంటి 10 శాతం రిజర్వేషన్ లో మార్కాపురం నియోజకవర్గ గౌడ సంఘీలు అందరూ కూడా ఐకమత్యంగా పాల్గొని మన గౌడ సంఘీయులు దీని పూర్తిగా లబ్ధి పొందాలని మరియు ఎవరూ కూడా బినామీలు గా మారవద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి మార్కాపురం నియోజకవర్గ గౌడ సంఘ అధ్యక్షులు కొమర వెంకట నరసింహారావు గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్ప చెప్పినందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్న. అలాగే నేను నా కమిటీ మొత్తం కూడా మన గౌడ సంఘానికి అన్నివేళలా అందరికీ అందుబాటులో ఉంటామని అలాగే మా కాల పరిమితిలోనే గౌడ భవన్ నిర్మాణంకూడామొదలు పెడతామని తెలియజేస్తున్న. అలాగే ఈసారి మనగౌడసంఘకార్తికవనభోజనాలు నియోజకవర్గస్థాయిలోజరపాలనితెలియజేస్తున్న.ఈ కార్యక్రమంలో ఇల్లూరి శ్రీరంగం గౌడ్ ఇల్లూరి విజయభాస్కర్ గౌడ్ , చిలక వెంకటస్వామి గౌడ్ , తుళ్లూరి రమణ గౌడ్ ,జూపల్లి వెంకట రామయ్య గౌడ్ జూపల్లి వెంకట్రావు గౌడ్ కేశవరావు గౌడ్ , అనంత వెంకటేశ్వర్లు గౌడ్ , గజ్జ సతీష్ గౌడ్ గారు, తుళ్లూరి నారాయణ గౌడ్ , కంచర్ల శ్రీనివాసులు గౌడ్ మాజీ ప్రధాన కార్యదర్శి దొంత లక్ష్మయ్య గౌడ్ గారు, భాస్కర్ గౌడ్ గారు, గజ్జ శంకర్ గౌడ్ , వడ్డింగుంట్ల రమేష్ గౌడ్ ,కొమర పొదిలి కొండయ్య గౌడ్, రావుల బాల గురువయ్య గౌడ్, శేషగాని శ్రీనివాస్ లు గౌడ్, కొమర యల్లయ్యగౌడ్, కొమర ఆంజనేయులు గౌడ్, కొమర నరేష్ గౌడ్, దోసపాటి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దళిత కుటుంబాని అంటుండగా డేగల నాగేంద్ర ఫౌండేషన్

**ఉచితంగా గృహం నిర్మించి లబ్ధిదారునికి అందజేసిన నాగేంద్ర**

**15 రోజుల్లోనే అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశం**

**నాజీవితంలో ఇలాంటి ఇల్లు కడతామనుకోలేదు**

**నాగేంద్ర దాతృత్వాని ఫిదా అవుతున్న ప్రజలు**





కాజులూరు, అక్టోబర్ 13( శ్రీచక్ర)జనసేన యువనేత, డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత ,డేగల నాగేంద్ర ఆర్యావటంలో ఒక తాటాకిల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి పక్కా గృహం ఉచితంగా నిర్మించి ఇస్తానన్న హామీ మేరకు ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలతో కలిసి అన్ని సౌకర్యాలతో పూర్తిచేసిన నూతన గృహప్రవేశం లబ్దిదారులకు అందజేశారు. ఈమేరకుకాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలోఇటీవల ఎస్ సిపేటలో దళిత కుటుంబానికి చెందిన భవానీ దంపతు ఇల్లు అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ఆకుటుంబ రోడ్డునపడ్డ విషయం పాఠకులకు విదితమే. దీంతో ఆ కుటుంబంలోభార్యాభర్తలతోపాటు ముగ్గురు చిన్నారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారడంతో నాగేంద్ర నెలరోజుల్లో ఇంటినిర్మాణం పూర్తిచేసి ఇస్తానన్న మాట ప్రకారం కేవలం 15 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేసి నాగేంద్ర తాను ఇచ్చిన మాటను పోషించుకున్నారు. దీంతో నూతన గృహానికి ప్లాస్టింగ్ చేయించడం తోపాటు ఆల్టెక్, టైల్స్,వంటి అధునాతన సౌకర్యాలతో పూర్తిచేసి భవాని దంపతులకు తన డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అనంతరం నాగేంద్ర,ఆయనతల్లిదండ్రులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. దీంతో నాగేంద్ర ప్రజలకు చేస్తున్న సేవలను ఈసందర్భంగా పలువురు. కొనియాడంతోపాటు నియోజకవర్గంలో ప్రజలు ఫిదా అవతున్నారు. ఇప్పటికే నాగేంద్ర నియోజకవర్గంలో కష్టం అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి పలువురుకి తాను చేస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చైతన్యం కలిగిస్తూన్నాయనటంలో సందేహం లేదు. జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన తమ కుటుంబ పరిస్థితి తలచుకుంటూ భయంతో కుమిలి పోతున్న తాము జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదని గృహ లబ్దిదారులు భవాని అన్నారు . నాగేంద్ర నూతన గృహప్రవేశం చేసిన అనంతరం భవాని మీడియాతో మాట్లాడుతూ తాము ఇల్లుని కోల్పోయి అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో నాగేంద్ర సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమకు పక్కా గృహం నిర్మిఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాని ఈసందర్భంగా నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణిసత్యనారాయణలకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా భావాని దంపతులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణ ,సందాల బాబి, రాగం పోలరాజు,సత్యనారాయణ, వనుం ఈశ్వరరావు, ఎం.సత్యవతి , డిఎన్ఎఫ్ ప్రతినిధులు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి అన్నిరైతు సేవా కేంద్రాల్లో సబ్సిడీపై శనగ విత్తనాలు



మండల వ్యవసాయ అధికారి బుజ్జి భాయ్ వెల్లడిమార్కాపురం అక్టోబర్ 13శ్రీ చక్రమార్కాపురం మండలం లోని రైతు లకు రేపటి నుండి అన్ని రైతు సేవా కేంద్రాల్లో 25 శాతం సబ్సిడీ పై బయోమెట్రిక్ విధానంలో శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని శనగ పంట వేసే ప్రతి ఒక్క రైతు మీ రైతు సేవాకేంద్రం లొని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి శనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్చేయించుకొని సంబంధిత అమౌంట్ జమ చేయాలని, శనగ విత్తనాలు కావలసిన రైతులు పట్టదారు పాసుబుక్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్తోసు కొనిరావలెనన్నారు.ఒక్కొక్క ఎకరాకి 40 కేజీలు చొప్పున 5 ఎకరాల వరకు విత్తనాలు ఇవ్వబడునన్నారు. జే.జి -11 రకం -కాక్-2 రకం అందుబాటులో ఉన్నాయని, వీటి పూర్తి ఖరీదు. క్వింటా రూ.7800/-సబ్సిడీ రూ. 1950/-, రైతు కట్టవలసిన మొత్తం క్వింటాకి రూ. 5850/-మాత్రమేనని మండల వ్యవసాయాధికారిని కే బుజ్జి బాయి ఒక ప్రకటనలో తెలిపారు.

## గుంటక.సుబ్బారెడ్డి జన్మదిన సందర్భంగావృద్ధులకు దుప్పట్లు పంపిణీ



మార్కాపురం అక్టోబర్ 13 శ్రీ చక్రమార్కాపురం నియోజకవర్గ కన్వీనర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అయినటువంటి శ్రీ గుంటక సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు రెడ్డి సంక్షేమ సేవా సంఘం కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి ఘనంగా జరిపారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే మార్కాపురం లో ఉన్నటువంటి సుమారు 200 మంది అనాథలకు , సాధువులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కర్ణ వెంకట నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు వెన్న వెంకట రెడ్డి, మార్కాపురం టౌన్ అధ్యక్షులు తిరుమలరెడ్డి వెంకటరామిరెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి ,వల్లపు రెడ్డి నిఖిలేశ్వర్ రెడ్డి, గోగిరెడ్డి వెంకట నారాయణ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి,కొమ్మిరెడ్డిరామకృష్ణారెడ్డి,బత్తుల వెంకటరెడ్డి,దుగ్గెంపూడి జయరాం రెడ్డి కుందూరు మల్లారెడ్డి,మరియు రెడ్డి సోదరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ –మూడు వెహికల్స్ స్వాధీనం





పరవాడ, అక్టోబర్ 13(శ్రీ చక్ర):పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉటగెడ్డ, ఎన్ టి పీసీ ప్రాంతం వద్ద సోమవారం మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ గారితో కలిసి ఉమ్మడిగా పరవాడ సీఐ ఆర్ .మల్లికార్జునరావు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మ్యాన్‌పవర్ కాంట్రాక్టర్ల ద్వారా ఎన్ టి పీసీ చుట్టు పక్కల కంపెనీలకు కార్మికులను అనధికారికంగా గూడ్స్ వెహికల్స్‌లో తీసుకువెళ్తున్న మూడు వాహనాలు గుర్తించబడ్డాయి.ఈ వాహనాలను మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణ స్వాధీనం చేసుకొని, సంబంధిత డ్రైవర్లపై మొత్తం రూ. 18,000/- (పద్దెనిమిది వేల రూపాయలు) అపరాధ రుసుము విధించారు. వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ లో పెట్టడం జరిగింది. గూడ్స్ వెహికల్స్‌లో కార్మికులను తరలించడం అత్యంత ప్రమాదకరమైనదిగా ఉండటంతో, సంబంధిత కంపెనీ యాజమాన్యాలు తమ మ్యాన్‌పవర్ కాంట్రాక్టర్లకు కఠినంగా ఆదేశాలు జారీ చేసి, తప్పనిసరిగా పాసింజర్ వాహనాలు (మ్యాక్సీ క్యాబ్‌లు, పాసింజర్ ఆటోలు మొదలైనవి) మాత్రమే వినియోగించాలనీ సూచించబడింది.ఈ తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగించబడుతూ కార్మికుల రవాణాలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసు కోవడం జరుగుతుంది.

### అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకాలు చేయవద్దు చేస్తే చర్యలు తప్పవు-సీఐ. మల్లికార్జున రావు



వరవాడ, అక్టోబర్ 13(శ్రీ చక్ర):వరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ చేయడం, తయారు చేయడం లేదా అమ్మకాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం.ప్రతి సంవత్సరం కొంతమంది వ్యక్తులు అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకానికి స్టాళ్లు ఏర్పాటు చేయడం లేదా ఇళ్లలో నిల్వచేసి విక్రయించడం జరుగుతోంది. ఇలాంటి అక్రమ చర్యలు చేయవద్దని స్పష్టంగా హెచ్చరిస్తున్నాము. ఈ సంవత్సరం దీపావళి సందర్భంగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది ద్వారా నిఘా బలపరచబడింది. ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకాలు చేస్తే, వారి మీద కఠిన చర్యలు తీసుకోబడతాయి.ప్రజలందరూ చట్టం ప్రకారం వ్యవహరించి, సురక్షితంగా, శాంతియుతంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరడమైనది.

## వైసీపీ నేతల్లో అసంతృప్తులు

విజయవాడ,అక్టోబరు 13 ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్లు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# దళిత కుటుంబాని అంటుండగా దేగల నాగేంద్ర ఫౌండేషన్

**ఉచితంగా గృహం నిర్మించి లబ్ధిదారునికి అందజేసిన నాగేంద్ర**
**15 రోజుల్లోనే అన్ని సౌకర్యాలతో గృహ ప్రవేశం**
**నాజీవితంలో ఇలాంటి ఇల్లు కడతామనుకోలేదు**
**నాగేంద్ర దాతృత్వాని ఫిదా అవుతున్న ప్రజలు**





కాజులూరు, అక్టోబర్ 13( శ్రీచక్ర)జనసేన యువనేత, డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత ,దేగల నాగేంద్ర ఆర్యావటంలో ఒక తాటాకిల్లు అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి పక్కా గృహం ఉచితంగా నిర్మించి ఇస్తానన్న హామీ మేరకు ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణి సత్యనారాయణలతో కలిసి అన్ని సౌకర్యాలతో పూర్తిచేసిన నూతన గృహప్రవేశం లబ్దిదారులకు అందజేశారు.ఈమేరకుకాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలోఇటీవల ఎస్ సిపేటలో దళిత కుటుంబానికి చెందిన భవానీ దంపతు ఇల్లు అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ఆకుటుంబ రోడ్డునవడ్డ విషయం పాఠకులకు విదితమే.దీంతో ఆ కుటుంబంలోభార్యాభర్తలతోపాటు ముగ్గురు చిన్నారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారడంతో నాగేంద్ర నెలరోజుల్లో ఇంటినిర్మాణం పూర్తిచేసి ఇస్తానన్న మాట ప్రకారం కేవలం 15 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేసి నాగేంద్ర తాను ఇచ్చిన మాటను పోషించుకున్నారు.దీంతో నూతన గృహానికి ప్లాస్టింగ్ చేయించడం తోపాటు ఆల్టెక్, టైల్స్,వంటి అధునాతన సౌకర్యాలతో పూర్తిచేసి భవాని దంపతులకు తన డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. అనంతరం నాగేంద్ర,ఆయనతల్లిదండ్రులను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.దీంతో నాగేంద్ర ప్రజలకు చేస్తున్న సేవలను ఈసందర్భంగా పలువురు. కొనియాడంతోపాటు నియోజకవర్గంలో ప్రజలు ఫిదా అవతున్నారు.ఇప్పటికే నాగేంద్ర నియోజకవర్గంలో కష్టం అంటే నేనున్నానంటూ ముందుకు వచ్చి పలువురుకి తాను చేస్తున్న సహాయ సహకారాలు ప్రజల్లో చైతన్యం కలిగిస్తూన్నాయనటంలో సందేహం లేదు.జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదు.అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన తమ కుటుంబ పరిస్థితి తలచుకుంటూ భయంతో కుమిలి పోతున్న తాము జీవితంలో ఇలాంటి ఇల్లు కడతామని అనుకోలేదని గృహ లబ్దిదారులు భవాని అన్నారు . నాగేంద్ర నూతన గృహప్రవేశం చేసిన అనంతరం భవాని మీడియాతో మాట్లాడుతూ తాము ఇల్లుని కోల్పోయి అయోమయ పరిస్థితిలో ఉన్న సందర్భంలో నాగేంద్ర సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమకు పక్కా గృహం నిర్మిఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నాని ఈసందర్భంగా నాగేంద్ర, ఆయన తల్లిదండ్రులు తిరుమలవేణిసత్యనారాయణలకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా భావాని దంపతులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట కృష్ణ ,సందాల బాబి, రాగం పోలరాజు,సత్యనారాయణ, వనుం ఈశ్వరరావు, ఎం.సత్యవతి , డిఎన్ఎఫ్ ప్రతినిధులు స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాణసంచా అమ్మకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**అనుమతి పొందిన ప్రదేశాల్లోనే దుకాణాలు తప్పనిసరి.ఆర్డీవో దేవరకొండ అఖిల**






రామచంద్రపురం, అక్టోబర్ 13 (శ్రీచక్ర)రానున్న దీపావళి దృష్ట్యా మందుగుండు సామగ్రి అమ్ముకునేందుకు అధికారులు అనుమతి ఇచ్చిన చోటే తప్పనిసరిగా దుకాణాలు వేయాలని నిబంధనలు అతిక్రమించినచో చర్యలు తప్పవని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ సూచించారు.ఈమేరకు రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి, కార్యాలయము నందు ఆర్డీవో దేవరకొండ అఖిల, డిఎస్పీ బి.రఘువీర్,అధ్యక్షతన దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయములపై తీసికోవలిసిన తగు జాగ్రత్తలు , భద్రతా చర్యలు నిమిత్తం డివిజన్ పరిధిలో గల తహసిల్దార్ లు, మండల పరిషత్ అభివృధి అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, అగ్నిమాపక అధికారులు, వాణిజ్య పన్ను శాఖ అధికారులు సహాయ లేబర్ అధికారులు తదితర అధికారులతొ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆర్డవో అఖిల మాట్లాడుతూ రాబోవు దీపావళి పండుగ దృష్ట్యా మందుగుండు సామగ్రి విక్రయముల కొరకు దరఖాస్తుదారులకు ఇచ్చు నిబంధనలకు అనుగుణంగా పరిమితులతొ కూడిన తాత్కాలిక లైసెన్సు ఇవ్వబడునని, అనుమతించబడిన ప్రదేశాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక దుకాణానికి మరొక దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలని, దుకాణానికి ఎదురుగా మరొక దుకాణం ఉండరాదని నిబంధనలు అతిక్రమినిచినచో చర్యలు తెసుకోబడునని తెలియజేసారు. డిఎస్పీ బి.రఘువీర్, మాట్లాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణాలలో చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు పని చేయరాదని, విక్రయాల అనంతరం మిగిలిపోయిన స్టాక్ ని గృహములలో నిల్వ చెయ్యరాదని, ఊఊరు చివర అనుమతులతో కూడిన గోదాము నందు భద్రపరుచుకోవలని సూచించారు . విక్రయదారులను పోలీస్ శాఖా వారి కి బైన్డోవర్ చెయ్యబడునని తెలిపారు .అగ్నిమాపక అధికారులు మాటాడుతూ మందుగుండు సామగ్రి విక్రయ దుకాణం నందు 200 లీటర్ల నీటి నిల్వతో కూడిన డ్రమ్ము, ఇసుక బకిట్లు మరియు ఫైర్ ఎక్స్టింగ్యూషర్ మొదలగు బద్రత పరమైన ఏర్పాట్లు ఉండాలని సూచించారు . అదే విధంగా సంబదిత అధికారులు ఆయా శాఖ పరమైన బద్రత సూచనలు తెలియజేశారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

తిరుపతి,అక్టోబరు 13 ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ఒఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ఒఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు.మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ం5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు.2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ం3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ.

గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్ధాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ఒఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ం4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ఒఔఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ఒఔఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు.2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

# ఒక వారంలో డార్క్ సర్కిల్స్ తొలగిస్తుంది టొమాటో: మీరు ట్రై చేసి చూడండి



కంటి చుట్టూ ఉన్న నల్లటి వలయాలు మీకు నిద్ర సమస్య ఉందని మరియు చర్మ ఆరోగ్యాన్ని సరిగ్గా నిర్వహించలేదని సూచిస్తుంది. ముఖ్యంగా ఈ బ్లాక్ సర్కిల్ మీ అందాన్ని నాశనం చేస్తుంది మరియు మిమ్మల్ని చాలా అలసిపోయినట్లు కనబడేలా చేస్తుంది. శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన చర్మం పొందడానికి, మీరు కొంత చర్మ సంరక్షణ కలిగి ఉండాలి.చాలా మంది సన్‌స్క్రీన్ వాడుతున్నారు. ఇది సూర్యకిరణాల నుండి నష్టాన్ని నివారిస్తుంది మరియు కొంతమంది కంటి సారాంశాలను ఉపయోగిస్తారు. కానీ సరైన జాగ్రత్తలు లేకుండా వాడటం వల్ల డార్క్ సర్కిల్స్ తొలగించడానికి కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కొన్ని సాధారణ చిట్కాలను అనుసరించడం ద్వారా, మీ డార్క్ సర్కిల్ సమస్యను తగ్గించడానికి ఇంటి నివారణలు సహాయపడతాయి. డార్క్ సర్కిల్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ముఖ్యమైన పదార్థాలలో ఒకటి టమోటా.సహజ బ్లీచ్‌టొమాటోకు సహజంగా బ్లీచ్ చేసే సామర్థ్యం ఉంది. టమోటా పండు యొక్క గుజ్జును కంటి చుట్టూ ఉన్న నల్లని వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది. టొమాటో ఫ్రూట్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందువల్ల ఇది చర్మం పొర మరియు రూపానికి ఉపయోగపడుతుంది. టమోటాలలో లైకోపిన్లు సూర్యుడి నుండి %ఖఎ% కిరణాల నుండి చర్మ నష్టాన్ని నివారిస్తాయి. టమోటాలలో యాంటీ ఏజింగ్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా మరియు యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి.ఈ ఆకర్షణీయమైన టమోటా పండు యొక్క ప్రయోజనాల కారణంగా, మీరు నల్లటి వలయాలను తొలగించడానికి ఇంట్లో టమోటాలు ఉపయోగించి ప్యాక్ తయారు చేసుకోవచ్చు. మేము మీకు ఆ గృహోపకరణాల వివరణ ఇస్తున్నాము. 1. టొమాటో మరియు అలోవెరాఅలోవెరా జెల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి కంటి చుట్టూ ఎలాంటి నొప్పి, నల్లని వలయాలనున్నా ఇవి ప్రభావవంతంగా తొలగిస్తాయి.కావలసినవి1 టమోటా1 టేబుల్ స్పూన్ తాజా అలోవెరా జెల్ఉపయోగించిన పద్ధతిటమోటా పేస్ట్ చేయడానికి టమోటాలు రుబ్బుకోవాలి. ఈ పేస్ట్‌ను ఒక గిన్నెలో తీసుకోండి. దీనికి అలోవెరా జెల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్ ను మీ కళ్ళ చుట్టూ వేయండి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకటి నుండి రెండు సార్లు వర్తించండి. 2. టమోటా మరియు నిమ్మరసంచర్మం కాంతివంతం చేయడానికి నిమ్మరసం ఉత్తమమైన పదార్థాలలో ఒకటి. సిట్రిక్ యాసిడ్ యాంటీ ఏజింగ్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఇది మంటను నివారించగలదు. అదే కారణంతో ఇది నల్లటి వలయాల నివారణకు ఒక అద్భుతమైన హోం రెమెడీ.కావలసినవి:1 టేబుల్ స్పూన్ టమోటా పండ్ల రసంమరియు ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంఉపయోగించిన పద్ధతిఒక గిన్నెలో రెండు పదార్థాలను కలపండి. అందులో కాటన్ బంతిని ముంచి 10 నిముషాల పాటు మీ కళ్ళ చుట్టూ పూయండి. అప్పుడు మెత్తగా కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ విధానాన్ని అనుసరించండి. 3. టమోటా మరియు బంగాళాదుంపలుబంగాళాదుంపలోని ఎంజైమ్ మరియు కాటెకోలేస్ నల్ల మచ్చలను తగ్గించడానికి సహాయపడుతుంది. టమోటా యొక్క బ్లీచింగ్ లక్షణాలతో కలిపినప్పుడు, ఇది నల్ల వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది.కావలసినవి:1 టమోటా1 బంగాళాదుంపఉపయోగించిన పద్ధతిటొమాటో గుజ్జును ఒక గిన్నెలో వేసి బాగా కొట్టండి. బంగాళాదుంపలను పీల్ చేసి దాని పేస్ట్ తయారు చేసుకోండి. టమోటా హిప్ పురీ మరియు బంగాళాదుంప పేస్ట్ రెండింటినీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మీ కళ్ళ చుట్టూ వర్తించండి. డ్రై అయ్యే వరకు అలాగే ఉంచండి. తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా రోజూ వర్తించండి, తద్వారా మీరు మంచి ఫలితాలను పొందవచ్చు. 4. టమోటా, దోసకాయ మరియు పొదీనా దోసకాయ చర్మాన్ని మృదువుగా మరియు కళ్ళ చుట్టూ నొప్పిని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. పిప్పరమెంటు మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది మరియు కళ్ళ చుట్టూ ఉన్న నల్లటి వలయాలను తొలగించడానికి సహాయపడుతుంది.కావలసినవి:1



టేబుల్ చెంచా టమోటా హిప్ పురీ,ఒక టేబుల్ స్పూన్ దోసకాయ పేస్ట్,5-6 పిప్పరమెంటు ఆకులుఉపయోగించిన పద్ధతిఒక గిన్నెలో టమోటా పురీ తీసుకోండి. దీనికి దోసకాయ పేస్ట్ వేసి బాగా కలపాలి. మింట్ ఆకులను గ్రైండ్ చేసి పేస్ట్ తయారు చేసి మిశ్రమానికి జోడించండి. ఈ మిశ్రమాన్ని మీ కళ్ళ చుట్టూ 10 నుండి 15 నిమిషాలు వర్తించండి. కొద్దిసేపటి తర్వాత దాన్ని కడగాలి. దీన్ని వారానికి ఒకటి నుండి రెండు సార్లు వర్తింపజేయడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. 5. టొమాటో, కొత్తిమీర మరియు నిమ్మరసం చర్మం కాంతివంతం చేయడానికి నిమ్మకాయ చాలా మేలు చేస్తుంది. ఇది చర్మాన్ని శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. చనిపోయిన చర్మ కణాలను తొలగించడానికి కూడా ఇది సహాయపడుతుంది.

# పాదాల పగుళ్లు పోగొట్టి మృదువుగా..కోమలంగా మార్చే అరటి మాయిశ్చరైజర్, ఏం చేయాలి, ఎలా చేయాలి?



మహిళలు అందం విషయంలో ఏ మాత్రం రాజీ పడరు. అందరిలోకి తామే అందంగా కనబడాలని కోరుకుంటారు. అందం అంటే ముఖం నుండి పాదాల వరకు అందమైన చర్మ సౌందర్య, శరీర సౌష్టవం అంతకు తగ్గట్లు అందంగా అలకరించుకోవడం. అందంగా ఉండాలని ప్రతి అమ్మాయి , మహిళ కోరుకుంటుంది. అయితే అది ముఖం వరకే పరిమితం అవుతుంది. అందంగా కనబడాలంటే ముఖం ఒకటి సంరక్షించుకుంటే సరిపోదు, కాళ్లు, చేతులు కూడా అందంగా కనబడాలి. స్త్రీలు, ముఖానికి తీసుకున్నంత శ్రద్ధ కాళ్ళపై చూపరు. ముఖం అందంగా కనబడుతుంది, కానీ పాదాలు చూస్తే పగుళ్లతో చీకాకు పెడుతుంది. అలాంటప్పుడు పాదాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. పాదాలను పద్మాల్లా వర్ణిస్తుంటారు కవులు. పాదాలపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే పాదాలు పద్మాల్లా సున్నితంగా.. కోమలంగా..ఎలా ఉంటాయి.!పాదాలు మృదువుగా ఉంటే అందంగా ఉంటాయని! అలా అందంగా, శుభ్రంగా పాదాలను ఉంచుకోడానికి ప్రయత్నిస్తే పాదాలు పద్మాలుగా మారవచ్చు. దాంతో ముఖానికి మాత్రమే కాదు, పాదాలకు మంచి కాంప్లిమెంట్లు వస్తాయి. మరి పాదాల పగుళ్లను పోగొట్టుకోవడానికి ఒక చిన్న చిట్కా ఉంది. దానికి గురించి తెలుసుకుందాం.. కావల్సినవి అరటిపండ్లు: 2 మంచి నీళ్లు ఏం చేయాలి: 1. బాగా పండిన అరటి పండ్లను రెండు తీసుకుని, తొక్క తీసి లోపలి అరటిపండును మెత్తగా గుజ్జు తయారుచేసుకోవాలి. అరటిపండ్లు ఖచ్చితంగా పండైనవి మాత్రమే తీసుకోవాలి. పచ్చివాటిలో యాసిడ్స్ ఉండటం వల్ల ఇవి చర్మంపై ఉపయోగించడానికి కఠినంగా ఉంటుంది. 2. ఈ అరటి పండు గుజ్జును పాదాల మొత్తానికి అప్లై చేసి సున్నితంగా మర్ధనా చేయాలి. 3. కాలి వేళ్లతో సహా, కాలి మడమలు, కాలి వేళ్లు, వేళ్ల సందులకు కూడా గుజ్జును చేర్చి, చిన్న మసాజ్‌లాంటిది ఇవ్వండి. అలా రెండు పాదాలకూ రాసి, అరగంట అలాగే వదిలేయాలి. 4. అరగంట తర్వాత క్లీన్ వాటర్ తో పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఎంత తరచుగా ఈ పద్ధతి అనుసరించాలి? ఈ ఫూట్ మాస్క్ పద్ధతి ప్రతి రోజూ రాత్రి నిద్రించడానికి అనుసరిస్తుంటే మంచి ఫలితాలను పొందుతారు. పాదాల పగుళ్లను నివారించడంలో అరటి పండు ఎలా పనిచేస్తుంది: అరటి పండు న్యాచురల్ స్కిన్ మాయిశ్చరైజర్. అంటే చర్మాన్ని తేమగా ఉంచే స్వభావం గలది. బి6 మరియు సి, పొటాషియం లు ఉండటం వల్ల స్కిన్ ఎలాసిటిని మెరుగుపరుస్తుంది. పగిలిన పాదాలను, పొడిబారిన పాదాలను పాదాలను సున్నితంగా మార్చుతుంది. అలాగే అరటి తొక్కలోని అమినో యాసిడ్స్ చర్మంను హైడ్రేషన్లో ఉంచుతుంది.



# దాల్చిన చెక్కలో స్కిన్ హెయిర్ బ్యూటీ బెనిఫిట్స్, ఎలా వాడాలి?



వివిధ రకాల వంటల్లో దాల్చిన చెక్కను వాడతారు. దీనిని జోడించడం వలన వంటకాల ఫ్లేవర్ పెరుగుతుంది. స్వీట్స్ దగ్గరనుంచి అన్ని రకాల వంటకాల తయారీలో దీనిని వాడటం వలన ఆ వంట రుచి మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి సాంప్రదాయ వంటకాలలో దాల్చిన చెక్కను కచ్చితంగా వాడతారు. వంటలకు రుచికి మాత్రమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, చర్మ అందాన్ని, జుట్టు అందాన్ని మెరుగుపరచడంలో గ్రేట్ గా సహాయపడుతుంది. ఈ రోజుల్లో అనేక స్కిన్ డిజార్డ్స్ కొరకు దాల్చిన చెక్కను విరివిగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా ఆరోమా థెరఫీ మరియు కాస్మోటాలజీ వంటి వాటిలో వాడుతున్నారు. దాల్చిన చెక్కలో న్యూట్రియెంట్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి. పొటాషియం, మాంగనీస్, కేల్షియం, జింక్ మరియు ఐరన్ లకు నిలయంగా దాల్చిన చెక్కను చెప్పుకోవచ్చు. అందువల్ల ఆరోగ్యంతో పాటు, చర్మ, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి సహాయపడుతాయి. పరిశోధన ప్రకారం దాల్చిన చెక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ ఏజింగ్ లక్షణాలను తగ్గిస్తుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్స్ మరియు మినిరల్స్ స్కిన్ టోన్ మెరుగుపరుస్తుంది. అలాగే జుట్టు ప్రకాశంతంగా మార్చుతుంది. దాల్చిన చెక్క అన్ని రకాల చర్మతత్వాలకు ఉపయోగించవచ్చు. ఇది చర్మ రంధ్రాలను మాపుతుంది, చర్మం స్మూత్ గా తయారవుతుంది. దాల్చిన చెక్కను రెగ్యులర్ గా ఉపయోగిస్తే జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. దాల్చిన చెక్కలో దాగున్న మరికొన్ని బ్యూటీ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. జుట్టుకు మంచి పోషణ అందిస్తుంది: దాల్చిన చెక్క జుట్టుకు క్లెన్సర్ పనిచేసి కావల్సిన పోషకాలను అందిస్తుంది. దాల్చిన చెక్కకు కొద్దిగా పెసరపిండి జత చేసి తలకు మాస్క్ లేదా వాటర్ లో కలిపి క్లెన్సర్ గా కూడా ఉపయోగించవచ్చు. ఇది తలలో మురికి మరియు చుండ్రును ప్రభావంతంగా తొలగిస్తుంది. జుట్టుకు మంచి షైనింగ్ వస్తుంది: దాల్చిన చెక్క జుట్టు మొదళ్ళను బలోపేతం చేసి, జుట్టుకు కావల్సిన షైనింగ్ ను అందిస్తుంది. దాల్చిన చెక్క పొడికి కొద్దిగా తేనె మరియు ఆలివ్ ఆయిల్ జత చేసి జుట్టుకు మాస్క్ వేసుకోవాలి. ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయడం ద్వారా బెస్ట్ రిజల్ట్ పొందుతారు.



జుట్టు ఆరోగ్యంగా స్ట్రాంగ్ మరియు సాఫ్ట్ గా పెరుగుతుంది దాల్చిన చెక్కను హెయిర్ మాస్క్ గా వేసుకోవడం వల్ల జుట్టు స్ట్రాంగ్ గా, షైనింగ్ తో సాఫ్ట్ పెరుగుతుంది. దాల్చిన చెక్క పౌడర్ ఒక బౌల్లో తీసుకుని దానికిఒ గుడ్డులోని మిశ్రామన్ని వేసి, తేనె మరియు ఆలివ్ ఆయిల్ జత చేసి మూడింటిని మిక్స్ చేయాలి. దీన్ని హెయిర్ ప్యాక్ గా వేసుకుని అరగంట అలాగే ఉంచి , తర్వాత షాంపుతో తలస్నానం చేయాలి. దాల్చిన చెక్క మరియు తేనెను డైలీ హెయిర్ కండీషనర్ గా ఉపయోగించవచ్చు. మొటిమలు, మచ్చలను నివారణకు దాల్చిన చెక్కలోని యాంటీ సెప్టిక్ గుణాలు మొటిమలు, మచ్చలను ఎఫెక్టివ్ గా



నివారిస్తుంది. దాల్చిన చెక్క పౌడర్ కు కొద్దిగా తేనె జోడించి, మిక్స్ చేసి ప్రభావిత ప్రదేశంలో అప్లై చేసి 20 నిముషాల తర్వాత కడగాలి. దాంతో మొటిమలు, మచ్చలు మాయం అవుతాయి. ఎగ్జిమా నయం చేస్తుంది. చర్మ సమస్యల్లో ఒకటి అయినా ఎగ్జిమాను క్యూర్ చేయడంలో మరియు డ్రై స్కిన్ నివారించడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క పౌడర్ మరియు తేనె సమంగా తీసుకుని మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. కొద్దిసేపటి తర్వాత నీటితో కడగాలి. ఏజింగ్ లక్షణాలను నివారిస్తుంది: దాల్చిన చెక్కను ఎక్కువగా చర్మ సంరక్షణలో భాగంగా ఉపయోగిస్తుంటారు. ఇది కొల్లాజెన్ ప్రొడక్షన్ ను పెంచుతుంది . దాంతో ఎలాంటి సైటో టాక్సిక్ ప్రభావంకు గురికాకుండా ఏజింగ్ లక్షణాలను నివారిస్తుంది. ఉత్తమ ఫలితాల కోసం తేనె చేర్చుకోవచ్చు. ఫేస్ స్క్రబ్బర్ గా పనిచేస్తుంది: దాల్చిన చెక్క పౌడర్ చర్మానికి స్క్రబ్బర్ గా పన్చిస్తుంది. చర్మంలో మృత కణాలను తొలగిస్తుంది. బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది.

# జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే 10 రకాల కూరగాయలు



జుట్టు సమస్యల విషయానికి వస్తే, జుట్టు రాలడం మరియు జుట్టు పెరుగుదల ఆగిపోవడం చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలలో ఒకటి. మన జుట్టు అందంగా కనబడటానికి సరైన సంరక్షణ మరియు పోషణ అవసరం. మీరు మీ జుట్టుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే తర్వాత జుట్టు రాలడం లేదా జుట్టు పల్చబడుతోందని ఫిర్యాదు చేస్తుంటారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలి, అదృష్టవశాత్తూ, మీ జుట్టు సమస్యలను నివారించడానికి మీ వంటగదిలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మీ జుట్టును తిరిగి పెరగడానికి మరియు జుట్టును నిగనిగలాడేలా చైతన్యం నింపడానికి సహాయపడతాయి. మేము మీ ఇంట్లో సులభంగా లభించే కూరగాయలు జుట్టు పెరుగుదలను ఏవిధంగా ప్రోత్సహిస్తాయో ఇప్పుడు చూద్దాం... మీ జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన విటమిన్లు మరియు పోషకాలు అవసరం మరియు ఈ కూరగాయలు మీ జుట్టుకు చాలా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి, వీటిని జుట్టుకు వాడటం వల్ల ఒత్తైన జుట్టు, పొడవాటి మరియు బలమైన జుట్టును మీరు పొందుతారు ఇప్పుడు ఈ కూరగాయలను పరిశీలించి, జుట్టు పెరుగుదలను పెంచడానికి అవి ఎలా సహాయపడతాయో చూద్దాం... 1. ఆకుకూరలు ఆకుపచ్చ ఆకు కూరలు, ముఖ్యంగా బచ్చలికూర తినడానికి మన తల్లులు మనల్ని ఎలా సపోర్ట్ చేశారో గుర్తుందా?అవును, ఆకుకూరలు ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలు అందిస్తాయి. బచ్చలికూరలో ఇనుము మరియు మెగ్నీషియం మరియు విటమిన్లు ఎ, సి మరియు డి వంటి ముఖ్యమైన పోషకాల గొప్ప మూలం . ఇది మీ జుట్టు పెరుగుదలను పెంచటమే కాకుండా ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడానికి సహాయపడతాయి. 2. బీట్‌రూట్ బీట్‌రూట్ లో విటమిన్లు మరియు ఖనిజాలతో నిండి ఉంటుంది, మరియు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించినప్పుడు జుట్టు పెరుగుదలను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది . బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి గొప్ప యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది మరియు ఇది జుట్టు రాలడాన్ని తగ్గించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కూరగాయలలో ఉండే లైకోపీన్ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుందని నిరూపించబడింది. 3. గుమ్మడికాయ గుమ్మడికాయలో ప్రోటీన్లు, ఖనిజాలు మరియు విటమిన్లు సి మరియు ఇ (ఇవి బలమైన యాంటీఆక్సిడెంట్లు) నిండి ఉంటాయి మరియు జుట్టు పెరుగుదలను ఉత్తేజపరిచే గొప్ప ఔషధంగా నిరూపించబడింది. గుమ్మడికాయలో ఉండే విటమిన్ సి మరియు జింక్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. విటమిన్ ఇ ఫ్రీ రాడికల్స్ నష్టాన్ని నివారిస్తుంది మరియు పొడవాటి మరియు ఒత్తైన జుట్టును ఇవ్వడానికి తలలో రక్త ప్రసరణను పెంచుతుంది 4. దోసకాయ కూరగాయలలో దోసకాయ విటమిన్ ఎ, సి మరియు కె మరియు ఫాస్ఫరస్, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము వంటి ముఖ్యమైన ఖనిజాల వనరులు ఇవి మీ జుట్టు నుండి ప్రోటీన్ నష్టాన్ని నివారించడంలో సహాయపడటమే కాకుండా మీ తలలో జుట్టును పోషించుట మరియు ఒత్తుగా, మెరిసే జుట్టును పొందుతారు. 5. ఉల్లిపాయ మీ జుట్టును పోషించుకోవడానికి ఉల్లిపాయ ఒక అద్భుతమైన పదార్థం. జుట్టు పెరుగుదలను ఉత్తేజపరిచేందుకు కొల్లాజెన్ ఉత్పత్తిని మరియు తలలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే జింక్, సల్ఫర్ మరియు ఇనుము వంటి ముఖ్యమైన ఖనిజాలు ఇందులో ఉన్నాయి. జుట్టుకు క్రమం తప్పకుండా ఉల్లిపాయను ఉపయోగించినప్పుడు మీ జుట్టు తిరిగి పెరగడానికి దారితీస్తుందని అధ్యయనం పేర్కొన్నది. 6. టొమాటోస్ టొమాటోస్ విటమిన్ సి కి గొప్ప మూలం, ఇది బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి మరియు మీ తల నుండి ధూళి మరియు మలినాలను తీయడానికి సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను మెరుగుపరుస్తుంది. 7. చిలగడదుంపలు తీపి బంగాళాదుంపలు బీటా కెరోటిన్ పుష్కలంగా కలిగి ఉంటాయి, ఇది ఆరోగ్యకరమైన తలను నిర్వహించడానికి మరియు జుట్టు పెరుగుదలను పెంచడానికి సమర్థవంతమైనది మరియు సమర్థవంతమైన ఔషధంగా చేస్తుంది. అంతేకాకుండా, ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు అవసరమైన విటమిన్ సి మరియు కొవ్వు ఆమ్లాలు కూడా ఇందులో ఉన్నాయి. 8. క్యారెట్లు క్యారెట్‌లో విటమిన్లు ఎ, సి, బి 7 వంటి విటమిన్లు ఉంటాయి, ఇవి జుట్టుకు అధికంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఇవి తలపై సెబమ్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి సహాయపడుతాయి. ఇంకా, ఈ విటమిన్లు జుట్టును బలోపేతం చేయడానికి మరియు ఒత్తైన, మెరిసే జుట్టుతో మిమ్మల్ని అందంగా మార్చుతాయి. 9. కరివేపాకు జుట్టు రాలడాన్ని నివారించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కరివేపాకు బాగా తెలిసిన నివారణ.




# బేబమ్మ కెరీర్ డిసైడ్ చేసే సినిమాలు..!



ఉప్పెన సినిమాతో టాలీవుడ్ లో తొలి సినిమాతోనే పాపులర్ అయ్యింది కృతి శెట్టి. ఆ సినిమా తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు సక్సెస్ వచ్చినా ఆ తర్వాత మొదలైంది అసలు సినిమా. అప్పటి నుంచి లాస్ట్ ఇయర్ వచ్చిన మనమే వరకు కూడా కృతి శెట్టి సినిమా అంటే అది ఫ్లాపే అన్న విధంగా రిజల్ట్ ఉండేది. తెలుగులో స్టార్ డం వస్తే ఆ ఇంపాక్ట్ పాన్ ఇండియా లెవెల్ లో ఉంటుందని గుర్తించి ఇక్కడ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. ఐతే ఈలోగా కోలీవుడ్ నుంచి ఆఫర్స్ రాగా అవి చేస్తూ వస్తుంది కృతి శెట్టి. ఇద్దరి అమ్మాయిల మధ్యలో సిద్ధు బోల్డ్ ప్రేమకథ ప్రదీప్ రంగనాథన్ తో ఒ.ఎ.ఐ.. తమిళ్ లో మొదట సైన్ చేసిన సినిమా జినీ. రవి మోహన్ లీడ్ రోల్ లో వస్తున్న ఈ సినిమాలో కృతి శెట్టితో పాటు కళ్యాణి ప్రియదర్శన్ కూడా మరో హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమాతో పాటు ఒ.ఎ.ఐ అంటూ ప్రదీప్ రంగనాథన్ తో ఒక యూత్ ఫుల్ మూవీ చేస్తుంది అమ్మడు. విఘ్నేష్ శివన్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత కార్తితో వా వాతియార్ కూడా చేస్తుంది. ఐతే కృతి శెట్టి లక్కో ఏమో కానీ ఈ 3 సినిమాలు ఒకే మంత్ లో రాబోతున్నాయి. కీర్తి సురేష్ కార్తి వా వాతియార్ డిసెంబర్ 5 వస్తుంటే.. ప్రదీప్ తో చేసిన ఎల్.ఐ.కె డిసెంబర్ 18న రిలీజ్ అవుతుంది. ఈ రెండిటితో పాటు రవి మోహన్ జినీ కూడా అటు ఇటుగా డిసెంబర్ లోనే రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కోలీవుడ్ లో ఈ 3 సినిమాలతో తన టాలెంట్ చూపించబోతుంది అమ్మడు. కృతి శెట్టి కి ఈ 3 సినిమాలే చివరి అవకాశమని చెప్పొచ్చు. వీటిలో ఏది వర్క్ అవుట్ అయినా అమ్మడికి మరిన్ని అవకాశాలు వస్తాయి. ఒకవేళ తేడా వస్తే మాత్రం ఇక కెరీర్ చాలా రిస్క్ లో పడినట్టు అవుతుంది. 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా.. ఉప్పెన సినిమా తర్వాత వచ్చిన ప్రతి సినిమా చేస్తూ వచ్చింది కృతి. ఐతే అందులో కథాబలం ఉన్న సినిమాలు ఉన్నా ఎందుకో అమ్మడి బ్యాడ్ లక్ వల్ల వర్క్ అవుట్ కాలేదు. ఐతే తమిళ్ లో రాబోతున్న 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. ఆ సినిమాల్లో ఏ సినిమా సక్సెస్ అయినా కృతికి మళ్లీ మంచి క్రేజ్ వస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఉన్నా అది సినిమా సక్సెస్ చేయడానికి సరిపోవట్లేదని మేకర్స్ అమ్మడిని పక్కన పెట్టేశారు.



# తెరపై జరిగినట్టు వుండదు.. రాశి ఎమోషనల్ కామెంట్స్!



హీరోయిన్ రాశి ఖన్నా త్వరలోనే 'తెలుసు కదా' అనే మూవీతో మన ముందుకు రాబోతోంది. ఈ సినిమా అక్టోబర్ 17న అంటే మరో నాలుగు రోజుల్లో విడుదలకు సిద్ధంగా ఉండడంతో సినిమా ప్రమోషన్స్ లో బిజీ బిజీగా గడుపుతున్నారు చిత్ర యూనిట్. ఈ నేపథ్యంలోనే రాశిఖన్నా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాతో పాటు ప్రేమ గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. తెరపై చూపించినట్లుగా అన్ని ప్రేమలు అలా ఉండవు. నిజ జీవితంలో వేరుగా ఉంటాయి అని రాశిఖన్నా మాట్లాడిన మాటలు చాలామందిని ఆకట్టుకున్నాయి.ముఖ్యంగా ప్రేమ గురించి రాశి ఖన్నా ఎందుకు అంత ఎమోషనల్ గా మాట్లాడింది.. ఆమె లైఫ్ లో ఏదైనా చేదు అనుభవాలు ఉన్నాయా అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సిద్దు జొన్నలగడ్డ హీరోగా.. శ్రీనిధి శెట్టి,రాశి ఖన్నా హీరోయిన్స్ గా వస్తున్న తాజా మూవీ తెలుసు కదా.. నీరజ కోన దర్శకురాలిగా చేసిన ఈ సినిమా ప్రమోషన్స్ లో తాజాగా రాశి ఖన్నా మాట్లాడుతూ.. "తెలుసు కదా సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండడంతో అందరూ ట్రయాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు.కానీ ఇది ట్రయాంగిల్ లవ్ స్టోరీ కాదు. ఈ సినిమాలో ఒక మంచి పాయింట్ ఉంది. ఈ సినిమాల ప్రేమ యొక్క వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. అలాగే నేను చిన్నతనంలో ఎక్కువగా షారుఖ్ ఖాన్ సినిమాలను ఆస్వాదిస్తూ పెరిగాను. ఆయన సినిమాలను నేను చిన్నప్పటినుండి చూసాను. ఈ సినిమాలను చూసి తెరపై చూపించినట్టు నిజ జీవితంలో కూడా ప్రేమ అలాగే ఉంటుందని నేను అనుకున్నాను.కానీ అది వాస్తవం కాదు.ఎందుకంటే తెరపై చూసే ప్రేమకి మన నిజ జీవితంలో ఉండే ప్రేమకి చాలా తేడాలు ఉంటాయి. తెరపై చూసే ప్రేమ నిజ జీవిత ప్రేమకి భిన్నంగా ఉంటుంది.. సినిమాల్లో వర్ణించలేనివి నిజ జీవితంలో చూస్తాము.. అలాగే నేను కొన్ని హృదయ విదారక సంఘటనలు ఎదుర్కొన్న తర్వాతే ఈ విషయాలన్నీ అర్థం చేసుకోగలిగాను. ఇతరుల మీద నా ఆనందం ఎందుకు ఆధారపడి ఉండాలని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నా చేతుల్లో ఉన్నది నేను చేయాలి ఇతరుల నుండి ఏమీ ఆశించకూడదని ఫిక్స్ అయ్యాను" అంటూ రాశి ఖన్నా నిజ జీవితంలో ఉండే ప్రేమల గురించి ఎమోషనల్ కామెంట్స్ చేసింది. అయితే రాశి ఖన్నా చేసిన కామెంట్లు విన్న చాలా మంది నెటిజన్లు ఆమె లైఫ్ లో ప్రేమ కారణంగా చాలానే ఇబ్బందులు ఫేస్ చేసినట్టు అర్థమవుతుంది. అందుకే రీల్ లైఫ్, రియల్ లైఫ్ ప్రేమలు భిన్నంగా ఉంటాయని చెప్పుకొచ్చింది. తాను రెండుసార్లు ప్రేమలో పడ్డానని, ఒకటి ఇండస్ట్రీలోకి రాకముందు, రెండోది ఇండస్ట్రీలోకి వచ్చాక అని కూడా స్పష్టం చేసింది. రాశి ఖన్నా సినిమాల విషయానికి వస్తే.. తెలుసు కదా మూవీ తో పాటు పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తోంది. అలాగే హిందీలో 120 బహదూర్ తో పాటూ మరో 3 చిత్రాలలో నటిస్తోంది.

# మన శంకరవరప్రసాద్ గారు.. తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ ఎంత?



తెలుగు సినిమా దిగ్గజ హీరోస్ లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమాపై, ఫ్యామిలీ ఆడియెన్స్ లో గట్టి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవిని పాత రోజుల్లోని ఎంటర్‌టైన్‌మెంట్ స్టైల్‌లో చూసే అవకాశం దొరకడంతో, ఈ సినిమా బాక్సాఫీస్‌కు తిరుగుండదని అందరూ భావిస్తున్నారు. ఈ అంచనాలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం పట్ల మంచి బజ్ ఆల్రెడీ ఉంది. చిరంజీవిని మళ్లీ పక్కా ఎంటర్‌టైనర్‌గా చూసి చాలా కాలం కావడంతో, ఈ సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌లో గట్టిగా వర్కౌట్ అవుతుందని చాలామంది నమ్ముతున్నారు. ఈ సినిమా సంక్రాంతి రేసులో గట్టిగానే ఉంటుంది అని చెప్పవచ్చు. ఇందుకు తగ్గట్టుగానే, ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన బజ్ వినిపిస్తోంది. మేకర్స్ ఈ సినిమా థియేట్రికల్ హక్కులే ఏకంగా 100 కోట్లకి పైగానే కోట్ చేస్తున్నట్టు టాక్. అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి 270 కోట్ల గ్రాస్ సాధించిన నేపథ్యంలో, చిరంజీవి లాంటి స్టార్ హీరో సినిమాకు సొంత గడ్డపై 100 కోట్ల టార్గెట్ అనేది ఊహించిందే. అనిల్ రావిపూడి అంటేనే కామెడీ టైమింగ్ మాస్ ఎలివేషన్స్‌ను బ్యాలెన్స్ చేయగల సత్తా. అలాంటి అనిల్, చిరంజీవి ఎనర్జీని వాడుకుంటూ, ఈ సినిమాలో చాలానే సర్ప్రైజ్‌లు ప్లాన్ చేశారని టాక్. అలాగే వెంకటేష్ కూడా ఓ రోల్ లో కనిపించనున్నారు. దీంతో పండగ సీజన్‌లో ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు తిరుగుండదని నిర్మాతలు నమ్ముతున్నారు. అందుకే ఈ రూ.100 కోట్ల కోట్ అనేది ఒక సేఫ్ టార్గెట్ లాంటిదే. సినిమాకు ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా, ఈ టార్గెట్‌ను ఈజీగా అధిగమించే ఛాన్స్ ఉంది. అందుకే డిస్ట్రిబ్యూటర్లు కూడా ఈ సినిమాపై భారీగా పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. మొత్తానికి, 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా కేవలం ఒక రిలీజ్ మాత్రమే కాదు, చిరంజీవి కమ్‌బ్యాక్‌కు అనిల్ రావిపూడి మార్క్‌కు ఒక పెద్ద టెస్ట్‌గా నిలవనుంది. ఈ ఎంటర్‌టైనర్ ఎలాంటి వసూళ్లను సాధిస్తుందో చూడాలి.









Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**